# ★ పట్టుకోండి పంతుల్ని ★

అవసరాల రామకృష్ణారావు

'నమస్కారం ప్లీడరుగారూ!'

'నమస్కారం మేష్టారూ! రండి. ఇప్పుడే మా వాడు బజార్లో కెళ్ళాడు. ఏదో మీరు మాయందు దయుంచి ఈ ఏడాదీ ప్రైవేటు చెప్పేరు కాబట్టి ఈ మాత్రం నిశ్చింతగా నైనా ఉన్నాం. పాసో ఫెయిలో రిజల్ట్సు రావాలి. పుత్రాణ్ణి పాలిటెక్నిక్‌లో చేర్పిద్దామనుకుంటున్నానండి. తంత్రులమైన మా పాలిటెక్నిక్ అదేలా కనపడుతోంది ప్రస్తుతం. మీరేం అలా ఉన్నారు?'

'ఏమిటో నండీ...బడిలో పంతులుపని చేసేకంటె కందిరీగలతో కాపురం నయం.'

'అదేమిటీ, మీ కిప్పుడు శలవులేగా!'

'మేము శలవులకి శలవు ఇచ్చేదాకా మీ అందరికళ్లూ మామీదే ఉంటాయి, మేమేదో అనుభవించేస్తున్నామని...తీరా చేస్తే మేము అనుభవించేది మరోకటి...'

'ఏం జరిగిందండీ అసలు. చెప్పండి చెప్తాను.'

'వినండి అయితే.'

* * *

పొద్దుట కాఫీ హోటల్లో మా ఫ్రెండు రామారావు కనపడి—'ఇదా కారణం? బోధపడిందిలే. ఫెయిల్లైన ఎంపకానే ఈ 'మే' నెలలో ఢళ్లున ఈ కుండపోత ఏమిటను కున్నాను. ఇంటిదగ్గిర తప్ప కిల్లీ అయినా వేసుకోని తమరు కాఫీహోటల్కి దయచేయడమే. ఏం, మా కాఫీ నిన్న చాపాను చేద్దామని టీబీలో రాడానికి వాళ్ల బాబుదగ్గిర కెళ్ళిందా?'

ఆ మరేంలేదు, మా పాలవాడు యివాళ రాలేదులే...'

'అదేమిటి? తెల్లారేసరికల్లా చిక్కని ముత్తి తొడల్లాంటి పాలతో "పాలవాడు మా తోల పాడు" అన్నావే?'

* * *

మధ్యాహ్నం బజార్లో మా యిల్లు అద్దెకిచ్చినావిడ కనపడి—'చూడుబాబూ సూర్నారాయణా మళ్ళీ చెప్పలేదనుకోకు. పది రోజుల్లో మా యిల్లు ఖాళీచేసెయ్యాలమ్మా'

'అదేమిటి మామ్మగారూ హఠాత్ కాకి అన్నీ నిల్చున్న పాళాన్ని పొమ్మనడానికి చేసుకొకినసుకున్నారా, ఏకాకినసుకున్నారా? విడిమనుష్యులనీ—విడదగ్గ జాన్యం కాదనీ చెబుతున్నారని వినికిడి, ఇంతలో ఏమొచ్చింది?'

'అలాగే వచ్చింది. ఏం చెయ్యమన్నా? నమ్ముకున్నవాళ్ళే ఒక్కొక్కప్పుడు గొంతుకోస్తుంటారు నాయనా...తొందరగా సామాన్లు సద్దుకో అమ్మా; మళ్ళీ యిబ్బంది పడిపోతావు.'

* * *

సాయంకాలం యింటికొచ్చేస్తూంటే మా చుట్టాలావిడ కనపడి—'నన్నుమాత్రం నమ్ముకోకండి. పంతులుగారూ నేనురాలేను'.

'అదేమిటి అన్నపూర్ణమ్మతల్లీ! మా ఆవిడకి మనిషిగా ఉంది, కాస్త యీ యిబ్బంది దాటించమా అంటే, అలాగే అన్నావు కాదుటమ్మా? మేం అడక్కుండానే వండిపెడతానన్నావు కాదుటమ్మా? మళ్ళీ యింతలో మాట మార్చేస్తే యిప్పటికిప్పుడు నే ఎలా చావనమ్మా?'

'ఏమో బాబుగారు ... చేద్దామనుకున్నా ఉపకారం చెయ్యనిచ్చే రోజులా యివి?'

'అదేమిటమ్మా అలా మాటాడితే ఎలాగ? తెలిసి నీకు నేనే అపకారమూ చెయ్యలేదు గద.'

'ఏంచేస్తే ఏం లెద్దురూ...ఏమయితే నేం నాతల్లగాదు. ఇహ నన్నొట్టే కదపకండి, శలవు.'

* * *

వీళ్లందరికీ నాతో ఇంత హఠాత్తుగా అకారణశత్రుత్వం ఎందుకు ఏర్పడిందో నాకెంత ఆలోచించినా బోధపడలేదు. సరే యింటికివెళ్లి మా ఆవిడతో నాలుగు సంగతులూ మాటాడితే సంగతి తేలకపోతుందా అని గబగబా యింటికి నడిచాను. ఆ ఒప్పుల కుప్ప బదులు వీధిగుమ్మానికి వేసిన తాళం కప్పవెక్కిరించడం చూసి నాబాధ ఏమని చెప్పను? పక్కింటి పుత్రాడు తాళంచెవి, చీటీ తెచ్చి యిచ్చాడు. ఆ ఉత్తరంలో సంగతు లేమిటంటే:

'నిన్న మీ హైస్కూలు రిజల్ట్సు వచ్చే రుట కదా, నాకూ తెలీదు. పొద్దుట మీరూ వెళ్ళాక పాలవాడు వచ్చేడు. వాళ్లబ్బాయి థోర్డుఫారం ఫేలయ్యాడుట. 'మేం పాలల్లో నీళ్లుకలిపి బతుకుతాం, మేష్టర్లు పరీక్షల్లో మార్కులు కలిపి బతుకుతారనుకున్నాం. అయినా కులవృత్తిని ఓ పొట్టికాయ వేసి ఎంతో ఆశపడి గుమ్మపాలు దిమ్మరించాం. ఏటికేడాదీ పాలన్నీ ఊనబట్టి, మేష్టరుగారు చేసిన ఉపకారం యిదా? ఈ రోజునుంచి మేం పాలు పొయ్యలేం తల్లీ' అన్నాడు. మరో గడికి మన యింటావిడ వచ్చి వాళ్ళమ్మాయి ఫిఫ్తు ఫారం రెండో ఏడాదికూడా తప్పిందిటా—యీమాత్రం ఉపకారం చేతనయ్యిండీ చెయ్యలేక మొహా మొహాలు చూసుకున్నారూ...... త్వరగా దయచెయ్యండని చల్లగా చెప్పింది. ఇంకో గంటకి అన్నపూర్ణమ్మగారు వచ్చి వాళ్ల మరిది పరీక్ష పోయిందిటా, పాటి బంధువులం, మళ్ళీ యీమాత్రం మాటసాయమేనా లేదని ఏమీ చేయించలేకపోయానని నన్ను కూడా తిట్టి వెళ్ళింది.

సరే ఇవన్నీ ఒకెత్తు. మొగుడి ప్రతాపం యింతలా ఉంటే భార్యకెన్ని కష్టాలో నేను చెప్పక్కర్లేదు. అన్నీ భరిస్తాను. కాని తన్నుమాలిన ధర్మమా? మీరేదో పెద్ద ఊడబొడి చేస్తారని మా పెద్దక్కయ్య మా సుబ్బిగాణ్ణి యిక్కడ అట్టే పెట్టింది. వాడు అల్లరి వెధవే; తెలివైనవాడనను. ఒకటి రెండు మార్కులు తక్కువొచ్చాయే అనుకోండి... అందరూ బుద్ధిమంతులె అయితే ఈ మేష్టర్లు ఎందుకూ, మేత దండుక్క తప్ప? పరీక్ష పోయిందని వాడివాళ అన్నమేనా తినలేదు,

ఒక క్లయింటు తన కేసు ఒక ప్లీడరుకి అప్పచెప్పి తీర్పు కాగానే టెలిగ్రాం ద్వారా తనకి తెలియచెయ్యమని తన గ్రామానికి వెళ్లిపోయినాడు. తీర్పు ఈయన పక్షంగానే అయింది. ప్లీడరుగారు "ధర్మమే గెలిచింది" అని తంతి పంపించేరు. దానికి జవాబుగా "వెంటనే అపీలు చెయ్యండి" అని తంతిపంపాడు క్లయింటు. —బాబూరావు.

ఒకటే ఏడుపు. బియ్యేడి ప్యాసయ్యారు, మేష్టరీ వెలిగిస్తున్నారు... అమాత్రం మంచీ చెడ్డా కనిపెట్టకపోతే యింకెందుకండీ మీరు? నేను రేపొద్దుట మా పెద్దక్కయ్య మొహం ఎలా చూడను? ఇంతచేసి మీరు మాత్రం నాకు మొహ మెలా చూపించ గలరూ? అసలే పెద్ద గాలేస్తే ఎగిరిపోయేలా ఉన్నానా, దీంతో నా మనసు మరీ వికలమై పోయిందండీ. మూణ్ణెల్లలోగా యీ అదటు తగ్గుతుం దనుకోను. నాన్నగారింటికి తుని వెళుతున్నాను.'

'విన్నారా ప్లీడరుగారూ, ఇదీ వరస. పది అయిదు లెంత అంటే పక్కవాణ్ణి గోకకుండా చెప్పలేని మా సుబ్బిగాణ్ణి ఫిఫ్త్‌ఫారం నే నెలా ప్యాసు చెయ్యను? అదిగాక ప్యాసు చెయ్యడానికి నే నెవణ్ణి? ఒక్క సబ్జెక్టు నేను చెబితే, ఆరు సబ్జెక్టులు వాడు ప్యాసవ్వాలి. ఆరూ కలిపి గ్రాండ్ టోటల్ అరవై దాటనివాణ్ణి నే నేం ఒడ్డెక్కించను? పోడి విషయ మెలా ఉంటే ఆ మిగిలిన విద్యార్థులు ఎవరో నే నెరగను. చెయ్యని నేరానికి ఇంత శిక్షా? అయినా ఏం పరీక్షలు పోనిద్దురూ. పేపర్లు ఇంటికి వచ్చాయని తెలిసిందగ్గర్నుంచీ ఇల్లు నిండిపోతుంది గదా, మా వాడికి మీ పేపర్లో నే కొంచెం డౌట్‌గా ఉందనుకుంటూ అలా ప్రతీ టీచరు దగ్గిరకీ వెడుతూ...ఏం పిల్లలు, ఏం తండ్రులు! పరీక్ష ప్యాసయితే 'మా అబ్బాయి ఎంత బుద్ధిమంతుడో' అనుకుంటారు. పరీక్ష ఫేలయితే 'ఆ చెప్పిన వాడు ఎంత చవటో' అనుకుంటారు. పంతుల గాధలు ఎందరు కవులు వంతులు వేసుకుని రాస్తే పూర్తవుతాయి!...ఇంచుమించు మే ఆఖరి వారంలో మా హైస్కూళ్ళ పరీక్షా ఫలితాలు ప్రకటించబడతాయి లెండి. కొస్త త్వరగా వస్తే స్కూలు ఫైనలు రిజల్ట్సు ఆప్రాంతాల్లోనే వస్తాయి. దీన్ని బట్టి నే నొకటి చెబుతాను. మే ఒకటో తారీకున కార్మికులంతా కలిసి 'ఈనాడే 'మే' డే. మే డే. నేడే మాడే' అనుకున్నామనినా, మే ముప్పై ఒకటో తారీకున బడి పంతుళ్ళంతా కలిసి 'ఈనాడే మా మొహాలు వీడే, మా మొహాలు మాడే డే. మా కన్ను కరకరలాడే మా కన్ను గరగరలాడే నా.ఆఖరి డే 'మే ఆఖరి డే నేడే' అనుకోవచ్చు.'

'బలేగా చెప్పేరు మాష్టారూ, అయినా మీ కింకా అనుభవం చాలదనే అంటాను. అయిదేళ్ళ కిందట మా బావగారొకరు కొత్త నగరంలో ఒక యేడాది పనిచేశాడు, విద్యార్థికి శోషలు వచ్చేటట్టు చెప్పే 'సోషలు' టీచరుగా. ఆ హైస్కూలు టీచర్లందరూ ఒక యేడాది దాటేక, ఆ నగరపు చాయలకు వెళ్ళేవారు కాదండి. అదే ఎందుకో చెబుతా. సరే ఆ యేడు స్కూలు ఫైనలు పబ్లికు పరీక్షను



"కుటుంబము" చిత్రకారుడు: ఎస్. వి. రామారావు.

భారత ప్రభుత్వము ఇచ్చే రిసెర్చ్ ఎండ్ కల్చరల్ స్కాలర్‌షిప్‌లలో చిత్రకళావిభాగానికి చిత్రాలు పంపిన భారతీయ చిత్రకారులందరిలో వీరు ప్రథములుగా ప్రభుత్వము నియమించిన ప్రఖ్యాత చిత్రకారుల, విమర్శకుల కమిటీచే ఎన్నిక చేయబడినారు. వీరు ఢిల్లీకి ఎన్నికకై పంపిన చిత్రాలలో ఇదొకటి.

హాలీలో యిరవై ఆరు హావులు పందెం కడితే కనీసం ఒక్కటైనా పండలేదు. సంపూర్ణ శాతమొచ్చిన ఖ్యాతి ఆస్కూలుకే దక్కింది.

ఆ ఊరిలోని పనిలేని రౌడీలు 'అందరూ ఫేలయితే నెలకోసారి సంచులు నింపుకుని యీ, పంతులయ్యాలు ఏం చేస్తున్నట్టూ?' అనిపించి వారిని సంస్కరించ దలుచుకున్నారు. పబ్లిగ్గా ఏమైనా అంటే లా ఒప్పదుగదా. వాళ్ళ కుశాగ్రబుద్ధి చూడండి. దేవుడి పెళ్ళి కని ఊరేగింపుతో సానిమేళం పెట్టించారు. ఆ వారకాంతలూ ఆ వారా ఈ వారా గెంతుతూ పంతుళ్ళ వీధికి చేరుకున్నారు. "చేదు మాత్రల"లాంటి సుంట వెనకలతో కాలక్షేపం చేస్తున్న ఆ అయ్యవార్లకి కనీసం కంటితోనయినా 'ఈ చక్కర కేళిల్ని చూసుకుందా' మనిపించి ఆ సమూహంలో వీళ్లూ చేరపడ్డారు. ఖూడిద గుమ్మడి కాయల్లాంటి జబ్బలుగల ఆ రౌడీల కండబలం పదేపదే రుచిచూసి, నీళ్లు పోసిన హాట్ వాటర్ బేగ్ లాంటి శరీరాలుగల ఈ పంతుళ్లు కంటి జలం పదే పదే కురిపించారు. కోర్టు కెక్కితే దొమ్మీ కేసని పాన్నామ్మరట, బాగుందా?'

'బా-గా-నే ఉంది, ఉండండి మీ అబ్బాయి వాసు ఏమిటో అంటూ వస్తున్నాడు...తొందర పనుంది, నే వెడతాను.'

'నాన్నా...నాన్నా...'.

'అదేమిట్రా, ఆ ఏడుపేమిటీ? చెప్పమ్మా, బాబూ, చెప్పు.'

'ఇవాళ మా ఎస్సెస్సెల్సీ రిజల్ట్సు వచ్చాయి, నా పరీక్ష పోయింది నాన్నా... నాన్నా!...'

'అయ్యో నాయనా సరిగ్గా నెంబరు చూశావా...పోన్లే ఏడవకు కష్టపడి చదివావు, రాశావు. అంతకన్న నువ్వేం చేస్తావు? అయినా స్కూల్లో నే కాక యింటి దగ్గర కూడా చదివించాను. ఆ ప్రైవేటు మేష్టరు నీ గొంతు కోశాడు. నెలకి పదిహేనురూపాయిలూ బిళ్ళకుడుముల్లా మెక్కుగుద్ది పుచ్చుకొనేవాడే... కొస్త ఏ పేపరు ఎక్కడి కెళ్ళిందో కనుక్కొని—నలుగుర్ని వాకబు చేసి...కష్టమేమిటో సుఖమేమిటో కనుక్కునేపాటి మర్యాదయినా లేదూ? దొంగముండా కొడుకు....తెగతిని...తిన్న యింటికే వాసాలు లెక్కపెడతా డనుకోలేదు. నలుగుర్లోనూ యీడిపించక ఊరుకుంటానా? ఏడీ? పట్టుకోండి పంతుల్ని.'

'మా మాష్టారు యిందాకట్నుంచే పరిగెడుతున్నారు నాన్నా.' ★